

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

కొమరం భీం జయంతి వేడుకలను అడ్డాకుల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనములో మండల విద్యాధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కొముురం బీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కొమరం భీమ్ తెలంగాణ గిరిజనోద్యమ చరిత్రలో అవిభాజ్యమైన పేరు అని, నిజాం ప్రభుత్వం అన్యాయాలకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడని కొనియాడారు.





గురువారం 23 అక్టోబర్ 2025 పేజీలు : 10


# ఉమ్రా యాత్రికులను సన్మానించిన ఎమ్మెల్యే

నారాయణపేట పట్టణానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పవిత్ర ఉమ్రా(మక్కా) యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారిని బుధవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర మక్కా యాత్ర సఫలం కావాలని, నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం,మరియు ప్రజలందరు



# కురుమూర్తి జాతరకు అన్ని ఏర్పాట్లు చేశాం





జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల ద్వారా భక్తులకు ఇబ్బంది జరగకుండా ఏర్పాట్లు

భక్తులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్ లు, త్రాగు నీరు, పారిశుధ్యం నిర్వహణకు అవసరమైన చర్యలు

అక్టోబర్ 22 నుండి నవంబర్ 7 వరకు నిర్వహించనున్న శ్రీ కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల ద్వారా భక్తులకు ఇబ్బంది జరగకుండా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై బుధవారం చిన్నచింతకుంట మండలం, అమ్మాపూర్ గ్రామ సమీపంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమీక్షించారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం:






శివ శంకర్

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారి ఆదేశాల మేరకు

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** ...పోలీస్ స్టేషన్లో పోలీసుల పనితీరు పై విద్యార్థులకు అవగాహన. ... ప్రజలకు పోలీసుల సేవలు ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రాముఖ్యత. ... పోలీస్ చట్టాల పైన అవగాహన. పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా ఈరోజు నారాయణపేట పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని ఉద్యేశించి సి శివ శంకర్ గారు మాట్లాడుతూ...అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై విద్యార్థిని, పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు అవగహన కల్పించడం జరిగింది అని తెలిపారు. పైవిషయాలకు సంబంధించి అర్మోరర్లు, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిబ్బంది, డయల్ 100 పోలీసులు, పోలీస్ స్టేషన్ సెక్షన్ ఇంచార్జ్ తదితరులు విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరును వివరించడం జరిగింది. ఈకార్యక్రమంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, మద్దయ్య, 2 గాయత్రి, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి

**వరంగల్ :** మంత్రి కొండ సురేఖ వల్ల కాంగ్రెస్ పార్టీకి నష్టం అని గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు బుదవారం మీడియా తో మాట్లాడుతూ మంత్రి కూతురు సుస్మిత పటేల్ సీఎంపై వేము నరేందర్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలనును ఆయన తీవ్రంగా ఖండించారు. వేమునరేందర్ రెడ్డి ఈస్ట్ లో పోటీ చేయలేదు వెస్ట్ లో పోటీ చేసినారు వేం నరేందర్ రెడ్డి వరంగల్ సికేం హాస్పిటల్లో జన్మించినాడు అతనికి 50 సంవత్సరాలు వరంగల్ లో ఇల్లు ఉన్నది వారి తల్లిదండ్రులు తూర్పులో సంబంధాలు ఉన్నాయి సీఎం మంత్రి కొండా సురేఖకు సహకరించడం లేదా అనడం విడ్డూరంగా ఉందన్నారు. కొండల్ రెడ్డి తిరుపతిరెడ్డి ప్రోటోకాల్ ప్రకారం సీఎం తమ్ములకు గన్మెన్లు ఉంటే తప్పులేదు ఎక్స్ ఎమ్మెల్సీ త్రీ ప్లస్ త్రీ గన్మెన్లు సీఎం కనిపించలేదా సుమంత్ మంత్రి ఇంట్లో ఉంటే పోలీసులు అరెస్టు చేయడానికి వెళ్ళినప్పుడు పోలీసులు ఉండగా మంత్రి సుమంత్ మీడియా సాక్షిగా తన కారులో తీసుకొని వెళ్లడం సుమంత్ ఆగన్ను అది బయటికి తెలియాలని డిమాండ్ చేసారు. ఎప్పుడు వివాదాల్లో ఉండే మంత్రి కొండా సురేఖ వేములవాడ కోడల్ సమ్మక్క సారక్క టెండర్ల విషయంలో భద్రకాళి సభ్యుల విషయంలో నాగార్జున సమంత విషయాలపై కేటీఆర్ మరియు ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలపై వివాదాలు టెంపుల్ ఎమ్మెల్యే నాగరాజ్ తో పరకాలలో పోలీస్ స్టేషన్ లో సిఐ సీట్లో కూర్చొని పంచాయతీ చేయడం కేఎం కాంటెస్ట్ పొలిటిక్స్ అన్నది ఎంపీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా జెడ్పిటిసి గా ఎందుకు ఓడిపోయారు ఈ విషయాలు గుర్తు లేదా టిఆర్ఎస్ పార్టీ పరకాల నుండి సహోదరుడిని నిలబెట్టిండు మరి ఎందుకు ఓడిపోయిండు కాంగ్రెస్ పార్టీ నుండి వద్దిరాజు రవిచంద్ర తూర్పులో నిలబెట్టి రవిచంద్ర ఎందుకు ఓడిపోయినాడు మంత్రి కూతురు మా నాన్న గ్రౌండ్ లీడర్ అన్నప్పుడు వీరు ఎలా ఓడిపోయినారు మీరే సమాధానం చెప్పాలి అని రాజనాల శ్రీహరి అన్నాడు...

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరైన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులకు సకాలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తే మధ్య దళారులకు అమ్ముకునే దుస్థితి రాదని తాను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ఈనెల 8న వినతిపత్రం అందజేశానని అలాగే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా ప్రత్యేకంగా వినతి పత్రం పంపించామని కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసిన మంజూరు కృషి చేసిన రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకరించిన జగిత్యాల మేడిపల్లి శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్,

## మౌళిక వసతుల అభివృద్ధికి రూ 303 కోట్లు

**సికింద్రాబాద్ :** ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం రక్షణ శాఖ భూముల భూ బదలాయింపులో భాగంగా కంటోన్మెంట్ కు కేటాయించిన 303 కోట్ల రూపాయలను మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించాలని కంటోన్మెంట్ బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, ఎంపీ ఈటెల స్పష్టం చేశారు. ఇటీవల కంటోన్మెంట్ బోర్డు సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీ ఈటెల ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు ఈరోజు జరిగిన సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా 303 కోట్ల రూపాయలు తీసుకువచ్చిన ఘనత తమదేనంటూ బిజెపి నాయకులు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయ

## 24న జర్మన్ భాష పై శిక్షణ

**మహబూబ్ నగర్ అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జర్మన్ భాష పై ఈనెల 24న గవర్నమెంట్ ఐటిఐ కళాశాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శాంతయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జర్మన్ దేశంలో ఉపాధి పొందేందుకు యువకులకు జర్మనీ భాషపై ట్రైనింగ్ ను తెలంగాణ ఓవర్సీస్ మాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా జర్మనీలో ఉద్యోగాలు ఉద్యోగ ప్రయోజనాల గురించి విద్యార్థులకు వివరిస్తారని తెలిపారు. ఉద్యోగంలో చేరే వారికి రూ.260000 నుండి రెండు లక్షల 70 వేల వరకు ఉంటుందని ఇది రెండు సంవత్సరాల వరకు ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణలో 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు గలవారు పాల్గొనాలని తెలిపారు. ఐటిఐ ఎలక్ట్రీషియన్ ట్రేడ్ లో 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు పాల్గొనాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు జర్మనీ భాష శిక్షణ శిబిరంలో పాల్గొనాలని కోరారు.

## రామాలయం గుడి వద్ద ఆకాశదీపారాధన గడస్తమంపై ఆకాశ దీపారాధన చేసిన భక్తులు



**నర్వ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని రామాలయం దేవాలయం వద్ద ఉన్నటువంటి భారీ గడస్తంభంపై కార్తీక మాసం సందర్భంగా బుధవారం సాయంత్రం ఆకాశ దీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు,, ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, శరణయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం రాతితో చేయబడిన గడస్తంభం భారీ స్తూపం పైకి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధన. దీపాన్ని గడస్తంభ పైకి లాగి వెలిగించారు ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు దండు అయ్యప్ప దండు రామాం ఆంజనేయులు,, నరసింహులు, ల్యాబ్ కురుమూర్తి, వెంకట గార్ల వెంకటేష్, కట్ట వెంకటేష్, హనుమంతు, శ్రీనివాసులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

**అడ్డాకుల. అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి )** కొమరం భీం జయంతి వేడుకలను అడ్డాకుల మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనములో మండల విద్యాధికారి ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. కొమురం బీం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ కొమరం భీమ్ తెలంగాణ గిరిజనోద్యమ చరిత్రలో అవిభాజ్యమైన పేరు అని, నిజాం ప్రభుత్వం అన్యాయాలకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడని కొనియాడారు. కొమరం భీమ్ 1901 అక్టోబర్ 22న ఆదిలాబాద్ జిల్లా (ప్రస్తుత కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా) లోని సంకేపల్లి గ్రామంలో గోండు తెగకు చెందిన కొమరం చిన్ను మరియు సోంబాయి దంపతులకు జన్మించాడనీ, చిన్న వయసులోనే ఆయన తండ్రి అటవీశాఖ అధికారుల దౌర్జన్యంలో మరణించడంతో భీమ్ జీవితంలో కీలక మలుపు అయ్యిందనీ, భీమ్ గిరిజనులపై నిజాం ప్రభుత్వం విధించిన పన్నులు, బలవంతపు చట్టాలు, పశువుల కాపర్లపై భారీ సుంకాలకు వ్యతిరేకంగా పోరాడారనీ తెలిపారు. ఆయన నినాదం “జల్, జంగల్, జమీన్” (నీరు, అడవి, భూమి) దేశవ్యాప్తంగా ఆదివాసీ హక్కుల సంకేతంగా నిలిచిందనీ,1928 నుండి 1940 వరకు భీమ్ జోడేఘాట్ అడవుల్లో కేంద్రంగా



చేసుకొని గెరిల్లా శైలిలో పోరాటాన్ని నడిపించడని, నిజాం సైన్యం, రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా ఆయన వీరోచితంగా నిలబడి గిరిజనులకు స్వాభిమానాన్ని పెంపొందించడని, 1940 అక్టోబర్ 27న నైజాం సైన్యం జోడేఘాట్ వద్ద ఆయన స్థావరాన్ని ముట్టడించి, కుర్దు పటేల్ అనే వ్యక్తి ద్రోహంతో భీమ్ వీరమరణం పొందాడనీ పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జుర్రు నారాయణ యాదవ్, బహుజన టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్ శంకర్, తాపస్ మండల అధ్యక్షులు రమేష్ గౌడ్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రాములు, తెలంగాణ పిఆర్టియు మండల బాధ్యులు రాఘవ, ఉపాధ్యాయులు ఆంజనేయులు, సుధాకరెడ్డి, కేదారేశ్వర, లత, భూదేవి పాల్గొన్నారు..

# కురుమూర్తి జాతర కు అన్ని ఏర్పాట్లు చేశాం

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అక్టోబర్ 22 నుండి నవంబర్ 7 వరకు నిర్వహించనున్న శ్రీ కురుమూర్తి స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వివిధ శాఖల ద్వారా భక్తులకు ఇబ్బంది జరగకుండా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పై బుధవారం చిన్నచింతకుంట మండలం, అమ్మాపూర్ గ్రామ సమీపంలో శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయ ఆవరణలో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సమీక్షించారు. సమావేశం లో మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. ఈ సమావేశం లో పంచాయతీ రాజ్, అర్‌బి, ఇంజినీరింగ్ శాఖలు, మిషన్ భగీరథ, పంచాయతీ, విద్యుత్, పశు సంవర్ధక రెవెన్యూ శాఖ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులతో ఆయా శాఖలు చేపట్టిన పనులపై సమీక్షించారు. భక్తులకు ఇబ్బంది లేకుండా టాయిలెట్ లు, త్రాగు నీరు, పారిశుధ్యం నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్ లో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ఎటువంటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఆర్‌బి శాఖ దేవాలయం వద్ద బారికేడిగ్, రోడ్ల ప్యాచ్ వర్క్ ఉంటే పూర్తి చేయాలని ఆదేశించారు ఎక్సైజ్ శాఖ డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాన్ వెజ్ దుకాణాల వద్ద ప్లాస్టిక్ కవర్లు, డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసి జంతు వ్యర్థాలు వేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చూడాలని ఎస్.పి.డి.సి.ఎల్ అధికారులను ఆదేశించారు. పోలీస్ శాఖ ద్వారా బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. దేవాలయం నుండి త్రాగు నీరు, టాయిలెట్ లు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన చోటికి దారి చూపుతూ భక్తులకు తెలిసేలా సైనేజి బోర్డు లు ఏర్పాటు చేయాలని దేవస్థాన ఈ.ఓ.ను ఆదేశించారు. లైటింగ్ ఏర్పాట్లు కూడా చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఉద్దాలం రోజున పెద్ద సంఖ్యలో లక్షల మంది వచ్చే అవకాశం ఉందని అందుకు అధికారులు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం పై శ్రద్ధ వహించాలని అన్నారు. 9 లక్షల 9 వేల రూపాయల వ్యయం తో గ్రామాల నుండి దేవాలయం కు వెళ్లే 11 లింక్ రోడ్లు



పంచాయతీ రాజ్ శాఖ రెండు రోజుల్లోపూర్తి చేయాలని ఆదేశించారు. కోనేరు లో నీటిని ఎప్పటికప్పుడు శుభ్ర పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ 247 మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని అన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆర్.డి.ఓ, డి.ఎస్.పి లు బ్రహ్మోత్సవాలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అగ్నిమాపక వాహనం ఏర్పాటు చేయాలని సూచించారు. దేవరకద్ర శాసన సభ్యులు జి.మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేదల తిరుపతి గా పేరు గాంచిన కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులకు ప్రాధాన్యత నిస్తూ స్వామి దర్శనం లభించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్.టి.సి. అధికారులు దేవస్థానానికి ముఖ్యంగా వారాంతం శని, ఆదివారం రోజుల్లో బస్సులు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్. టి సి. బస్సులు ఆగే ప్రాంతంలో భక్తులకు ఇబ్బంది లేకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఘాట్ రోడ్డు పనులు వచ్చే బ్రహ్మోత్సవాల వరకు పూర్తి చేస్తామని తెలిపారు. జాతర లో దొంగ తనాలు, చైన్ స్నాచింగ్ లు జరగకుండా పోలీస్ శాఖ తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా అక్టోబర్ 28 న ఉద్దాల ఉత్సవం రోజున విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లా అధికారులు దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఎక్సైజ్ అధికారుకు డ్రగ్స్ కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్.పి.డి.జానకి మాట్లాడుతూ ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ శాఖ ద్వారే అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి. ఎన్.బి.రత్నం, డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, దేవాలయ కార్యనిర్వహణ అధికారి మదనేశ్వర్ రెడ్డి, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, ఆర్.డి.ఓ నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కథలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## వంట గదిలో వండుతున్న వంటలను పరిశీలించిన. మండల, అధికారి.

పి.ఇమ్మానుయేలు.



**కొల్లాపూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి.** పట్టణంలో కోర్ట్ విధి పాఠశాల ను ఆకస్మికంగా విజిట్ చేయనైనది. అక్కడి 4 వ. తరగతి విదర్థులను పాఠ్యపుస్తకాల లోని సిలబస్ ఎంతవరకు అయినది, ఆయన పోర్షన్ నుండి విద్యార్థులను తెలుగు ఇంగ్లీష్ లెక్కలు అడిగి చదివించనైనది. విద్యార్థుల నుద్దేశించి ధైర్యంగా, తడబాటులేకుండా చదవాలని సుచించానైనది. ఈనెల 24 వ. తేదీ నుండి జరగబోయే ఎస్ ఎ 1.పరీక్షలలో మంచి మార్కులు తేవాలని, మంచి విషయాలు నేర్చుకుంటూ, శ్రద్ధగా చదువుకుని ఉన్నత స్థితిలో ఉండాలని చెప్పనైనది. ఉపాధ్యాయుల ఉద్దేశించి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని, విద్యార్థుల గైర్హాజరు లేకుండా చూడాలని సూచిచారు. అక్కడ ఉన్న మిడ్డే మిల్లును పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన భోజనము వేడివేడిగా అందించాలని సూచనలు సలహాలు ఇవ్వనైనది. ఈ విసిటింగ్ లో జెడ్పిహెచ్ఎస్. బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. సి ఆర్ పీ సుమిత్రమ్మ మరియు ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## ఉమ్రా యత్రికులను సన్మానించిన ఎమ్మెల్యే



**నారాయణపేట నియోజవర్గం ప్రతినిధి అక్టోబర్ 22( ప్రజా జ్యోతి)** నారాయణపేట పట్టణానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పవిత్ర ఉమ్రా(మక్కా) యాత్రకు వెళ్తున్న సందర్భంగా వారిని బుధవారం ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర మక్కా యాత్ర సఫలం కావాలని, నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం,మరియు ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రార్థించాలని యత్రికులను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. సలీం, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు మహిమోద్ ఖురేషి, యూత్ అధ్యక్షులు యూసుఫ్ తాజ్, పోర్ల మైనొద్దీన్, మున్వర్, అహ్మద్ లాటి,కుత్బుద్దీన్,షా నావజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కోటకొండలో శ్రీ మిత్ర 4 టన్ రైస్ మిల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి







**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజా జ్యోతి)** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెంపర్ణిక రెడ్డి చేత శ్రీ మిత్ర 4 టన్ రైస్ మిల్ ప్రారంభోత్సవం చేశారు , ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన రైస్ మిల్లు స్థాపించడం వల్ల చుట్టుపక్కల ప్రాంతాల రైతులకు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అలాగే రైస్ మిల్ యజమానులు అందరూ ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు , కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి కోటకొండ మాజీ సర్పంచ్ ,జయలక్ష్మి, కోటకొండ మాజీ ప్రజాప్రతినిధులు బి.రాము మండల అధ్యక్షులు వేపూర్ రాములు, మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హన్మేష్ పార్టీ జిల్లా కార్యదర్శి బి రాము డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు మనోహర్ గౌడ్ ఎల్ల రాజు ప్రభంజన్ రావు, లక్ష్మారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మనోజ్, మాజీ కౌన్సిలర్ మహేష్, చుట్టుపక్కల రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వారికి కొచ్చిన ప్రజలకు అక్కడే భోజనం వసతులు కల్పించారు

# దేశంకోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుడు అష్ఫాఖుల్లా ఖాన్.

ఎండి సలీం ఆవాజ్ జిల్లా కన్వీనర్.



**కొల్లాపూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి.** పట్టణ కేంద్రంలో ఆవాజ్ కమిటీ సంఘం కార్యాలయంలో. షహీద్ అష్ఫాఖుల్లా ఖాన్ 125 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన. ఆవాజ్ జిల్లా కన్వీనర్ ఎండి సలీం మాట్లాడుతూ.కేవలం 27 సం.వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించిన దేశభక్తుడు, అమరవీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అష్ఫాఖుల్లా ఖాన్ (1900-1927) 125వ జయంతి సందర్భంగా. మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను తృణప్రాయంగా భావించి బ్రిటిష్ వలస పాలకులపై విప్లవ శంఖారావం పూరించిన అష్ఫాఖుల్లాఖాన్ 1900 అక్టోబర్ 22న ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, షాజహాన్‌పూర్ లోని సంపన్న జమీందారి కుటుంబంలో జన్మించారు. తల్లితండ్రులు మజహరున్నిసా బేగం, షఫీఖుల్లాఖాన్. చిన్ననాటి నుండే మంచి చదువరి అయిన తల్లి నుండి సాహిత్యాభిలాష పెంచుకున్న అష్ఫాఖ్ ఉర్దూ కవిగా రూపొందారు. ఉన్నత పాఠశాలలోని ఎనిమిదవ తరగతి విద్యార్థిగా ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొన్న ఆయన పరాయి పాలకుల పట్ల గల వ్యతిరేకతను తన కవితల్లో వ్యక్తంచేశారు. విప్లవోద్యమం పట్ల ఆకర్షితులైన ఆయన 'హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్' అధ్యక్షులు రాంప్రసాద్ బిస్మిల్ పరిచయం కోసం పరితపించారు. ఆర్యసమాజానికి చెందిన బిస్మిల్ తొలుత విప్లవ సంఘంలో అష్ఫాఖ్‌కు సభ్యత్వం ఇవ్వడానికి సంశయించారు. అష్ఫాఖ్ పట్టుదల, విప్లవోద్యమం పట్ల గత నిబద్ధత వలన 'హిందూస్తాన్ రిపబ్లికన్ సంఘానికి ఆయుధాల సమీకరణకు ధనం అవసరం కాగా ప్రభుత్వ ఖజానాను తెస్తున్న రైలు నుండి ధనాన్ని కొల్లగొట్టేందుకు బిస్మిల్ పథకం రూపొందించారు. ఈ పథకం పట్ల అష్ఫాఖ్ తొలుత అయిష్టత వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ఖజానాను అపహరిస్తే ఆంగ్ల ప్రభుత్వం సర్వశక్తులతో విప్లవోద్యమం మీద విరుచుక పడగలదని, బాల్యావస్థలో నున్న విప్లవోద్యమం కోలుకోలేనంత దెబ్బ తినగలదని అష్ఫాఖ్ హెచ్చరించారు. చివరకు ప్రజాస్వామిక సిద్ధాంతం పట్ల గౌరవం గల ఆయన సహచరుల మెజారిటీ నిర్ణయానికి సమ్మతి తెలిపారు. 1925 ఆగష్టు 9న కాకోరి చేయడంలో అష్ఫాఖ్ ప్రధాన పాత్రను నిర్వహించారు. ఆ సంఘటనతో ఒక్కసారిగా ఖంగుతిన్న బ్రిటిష్ ప్రభుత్వం విప్లవకారుల మీద విరుచుపడింది. 'హిందూస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్' సభ్యుల అరెస్టులు సాగించింది. అష్ఫాఖుల్లా ఏడాదిపాటు అజ్ఞాత డిల్లీ లో అరెస్టయ్యారు. ఈ కాకోరి రైలు సంఘటన విచారణ సమయంలో నాయకుడు రాంప్రసాద్ బిస్మిల్‌ను శిక్ష నుండి తప్పించేందుకు ఆయన శతవిధాల ప్రయత్నించారు. కాకోరి రైలు సంఘటనకు పూర్తి బాధ్యత తనదంటూ న్యాయవాది సలహాకు భిన్నంగా ప్రీవి కౌన్సిల్‌కు రాతపూర్వకంగా తెలిపారు. అంగ్ల న్యాయస్థానం అష్ఫాఖ్‌కు ఆయన సహచరులు మరో ముగ్గురికి ఉరిశిక్షలు విధిస్తూ తీర్పు ప్రకటించింది. ఆ ఉరిశిక్ష అమలు కోసం ఎదురు చూస్తూ జైలులో గడిపిన ఆయన 'నా మాతృభూమి సర్వదా భోగభాగ్యాలతో విలసిల్లాలి. నాదేముంది నేను ఉండొచ్చు, ఉండక పోవచ్చు' అంటూ ఆకాంక్ష వ్యక్తంచేశారు. చివరకు 1927 డిసెంబర్ 19న ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ జైలులో ఉరిశిక్షను ఆనందంగా ఆహ్వానించిన అష్ఫాఖుల్లా ఖాన్ చిరస్మరణీయులయ్యారు. కార్యక్రమంలో. ఆవాజ్ మండల నాయకులు ఎండి మునీర్ సిఐటియు నాయకులు శివ వర్మ ప్రభాకర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు

## మూడు నెలల జీతం ఇప్పించిన డీఈవో.



**కొల్లాపూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి.** నాగర్ కర్నూల్ జిల్లా ప్రజా దర్బారులో ఫిర్యాది చేసిన బాధితురాలు గాయత్రి ఏల్లూరు గ్రామం గ్రీన్ ల్యాండ్ స్కూల్లో పనిచేసిన కాలానికి జీతం చెల్లించలేదని ప్రజావాణిలో కంప్లైంట్ ఇచ్చినది ఇట్టి విషయము నాగర్కర్నూల్ డి ఇ వో ద్వారా కొల్లాపూర్ ఎంఈఓ కు సమాచారం ఇవ్వగా కొల్లాపూర్ మండల విద్యాధికారి పి. ఇమ్మానుయేలు పూర్వకరాలు చర్చించుటకు మండలంలోని గ్రీన్ ల్యాండ్ స్కూలును ఆకస్మికంగా విజిట్ చేశారు. స్కూల్ యాజమాన్యాన్ని మేనేజ్మెంటు వారిని అడిగి తెలుసుకున్నారు ఎం ఈ ఓ ఆమె మాదెగ్గరికి రాలేదు ఆమె వస్తే ఇచ్చేవరమని తెలిపారు. ఫిర్యాదు చేసినటువంటి గాయత్రిని పిలిపించి అడుగగా మేము వచ్చాము కానీ ప్రిన్సిపాల్ ఇవ్వలేదన్నారు. రికార్డ్స్, రిజిస్ట్రేర్స్ తెప్పించుకొని పూర్తి వివరాలు తెలుసుకొని, వారికి రావలసిన బకాయిలు 3 నెలల జీతము ఇప్పించి స్కూల్ యాజమాన్యంతో ఇప్పించారు.

## మామిడి చెట్లకు కళ్యాణోత్సవం.



**కొల్లాపూర్ అక్టోబర్ 22 ప్రజా జ్యోతి.** పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో మాజీ సర్పంచ్ విజయ్ తన సొంత పొలంలో మామిడి చెట్ల పంట దిగుబడి బాగా రావడానికి రెండు చెట్లను కలిపి చెట్ల దగ్గర కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఇలా చేస్తే మామిడి చెట్లు పంట బాగా వస్తుందని పెద్దల ఆచారాలు అలా పాటించిన మాజీ సర్పంచ్ విజయ్ ఆయనామిత్రుడు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గోవురాజు శశి గోవిందు ఉన్నారు.

## మల్లె బోయిన్ పల్లిలో గిరిజన గురుకుల డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం.



మహబూబ్ నగర్ అక్టోబర్ 22 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) మల్లె బోయిన్ పల్లి గ్రామంలో తెలంగాణా గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో 7 రోజుల శీతాకాల శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా రెండవ రోజు వాలంటీర్లు ప్రభుత్వ కార్యాలయాలను శుభ్ర పరిచారు, అనంతరం సీజనల్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటన్న , పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, ఎం పి యు పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయ ప్రకాష్, గ్రామ పెద్దలు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీలక్ష్మి, ఎన్ఎస్ఎస్ మెంబెర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.